

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 12 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 6


ప్రజల అవసరాలే పెట్టుబడిగా..

దందాకు తెరలేపారు

పెట్రేగిపోతున్న అక్రమ ఫైనాన్స్...

మాఫియాపై చర్యలేవి



## దర్జాగా...

# ఫైనాన్స్ దందా..!

•2లో

■ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

స్థానికంగా కొందరు అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ ఉంటే... ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేయటానికి అశ్వారావుపేట, దమ్మపేట మండలాలు అడ్డాగా మార్చుకుంటున్నారు మరికొందరు....ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలు కావడంతో అక్రమ ఫైనాన్స్ వ్యాపారులు తమ గిరి గిరి దందా మాఫియాతో రెచ్చిపోతున్నారు... పైకి అప్పులిస్తాం రమ్మంటారు ఆస్తులు ఏవో ఒకటి తాకట్టు పెట్టుకుంటారు. తిరిగి ఇవ్వడం కాస్త ఆలస్యమైనా నరరూప రాక్షసుల్లా మారిపోతారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా 128 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



2లో



2 లో

సొసైటీ ర్యాంపుల్లో బినామీల దందా..

అడ్డగోలుగా గోదావరిని తోడేస్తున్న వైనం..

లోడింగ్ చేయాలంటే 3 వేలు చెల్లించాల్సిందే..

దోపిడీ పర్వానికి అడ్డుకట్ట వేసేది ఎవరు.?

## నిబంధనలకు పాతర...

# అక్రమాల జాతర

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇసుక అవసరాల కోసం ఏజెన్సీలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో సొసైటీ ఇసుక ర్యాంపులకు అనుమతులు ఇచ్చింది. ఇదంతా నాణానికి ఒకవైపు అయితే.. మరోవైపు మాత్రం బినామీ గుత్తేదారులకు గోదావరి నది అక్షయపాత్రలా మారింది. లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు సంపాదించు కోవాలనే లక్ష్యంతో బినామీ వ్యాపారులు భద్రాద్రి జిల్లా వైపు కన్నేశారు. అవినీతి అధికారులను ప్రసన్నం చేసుకొని తమ పాపపు సొమ్మును వారి హుండీలో నింపుతూ దర్జాగా ప్రభుత్వ ఖజానాను గద్దల తన్నుకు పోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా నిబంధనలు పాతర వేసి అక్రమాల జాతరకు తెర లేపారు.

## భక్తి శ్రద్ధలతో ఈద్–ఉల్–ఫితర్

దర్గాలు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

ప్రార్థనల్లో పాల్గొన్న రాజకీయ నాయకులు, ప్రముఖులు

విశ్వమానవ సోదర భావాన్ని చాటుతూ రంజాన్ వేడుకలు





# రామా.. కనవేమిరా..!

2లో ▶





అక్రమ మద్యం దందా పై చర్యలేవి?

కండ్లుండి కబోదుల్లా మారిన యంత్రాంగం..

దొరికినంత దోచుకుంటున్న అక్రమార్కులు.

కల్తీ మద్యంతో జేబులకు చిల్లు, అనారోగ్యంతో ఆస్పత్రిలో బిల్లు..

"దొంగలు దొంగలు ఏకమై, ఊళ్ళను పంచుకుంటున్నారు" అనే చందంగా ఉంది భద్రాచలం ప్రాంతంలో ఉన్న మద్యం సిండికేట్ వ్యాపారస్తులు మరియు సంబంధిత అధికారుల తీరు. చీమ చిటుక్కుమన్నా వాలి పోవాల్సిన అధికారులు, ఎక్కడెక్కడ బెల్ట్ షాపులు ఉన్నాయో మేమే చూపిస్తాం, ఒక్కసారి రండి అని ఎవరు ఫోన్ చేసినా కూడా ఎందుకు రాలేకపోతున్నారు.? వాళ్లు ఏ శాఖకు పని చేస్తున్నారు.? జీతాలు దేనికోసం తీసుకుంటున్నారు.? అసలు స్పందించాల్సిన అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు.? ఇలాంటి అధికారుల మీద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోదు.? అని బాహటంగానే చర్చించుకుంటున్న భద్రాద్రి వాసులు...

■ భద్రాచలం, ప్రజాజ్యోతి

# రామా కనవేమిరా..

*భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి*

“దొంగలు దొంగలు ఏకమై, ఊళ్ళను పంచుకుంటున్నారు” అనే చందంగా ఉంది భద్రాచలం ప్రాంతంలో ఉన్న మద్యం సిండికేట్ వ్యాపారస్తులు మరియు సంబంధిత అధికారుల తీరు. చీమ చిటుక్కుమన్నా వాలి పోవాల్సిన అధికారులు, ఎక్కడెక్కడ బెల్ట్ షాపులు ఉన్నాయో మేమే చూపిస్తాం, ఒక్కసారి రండి అని ఎవరు ఫోన్ చేసినా కూడా ఎందుకు రాలేకపోతున్నారు?? వాళ్లు ఏ శాఖకు పని చేస్తున్నారు?? జీతాలు దేనికోసం తీసుకుంటున్నారు?? అసలు స్పందించాల్సిన అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు?? ఇలాంటి అధికారుల మీద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోదు?? అని బాహటంగానే చర్చించుకుంటున్న భద్రాద్రి వాసులు. అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న సిండికేట్ దారులకు మరియు చర్యలు తీసుకోవాల్సిన అధికారం ఉండి కూడా మిన్నకున్న అధికారులకు ఉన్న అవినాభావ సంబంధం ఏమిటి ?? అసలు వీరి మధ్య జరిగిన ఒప్పందం ఏమిటి??ఎవరెవరికి ఎంతెంత ముడుతున్నాయి??ఎవరు ఎందుకు స్పందించడం లేదు?? ప్రభుత్వం కోసం పని చేస్తున్నారా లేక అక్రమ మద్యం వ్యాపారులతో కలిసి నాకింత, నీకింత అనే కాన్సెప్ట్ తో పని చేస్తున్నారా !! అనే దాని మీద ప్రజల నుంచి ,మీడియా నుంచి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ప్రజా జ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం కేటాయించింది కేవలం 5 వైన్ షాపులు మాత్రమే. ఇవి కూడా ఏజెన్సీ చట్టాలకు లోబడి నిర్వహించాల్సి ఉంది. కానీ టెండర్లు వేసేది గిరిజనుల పేర్లు మీద, వ్యాపారం చేసేది గిరిజనేతరులు .అంత ే కాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం కల్తీ చేయకూడదు, ఈ వైన్ షాపుల్లో మద్యం వేరే షాపులకు అమ్మ రాదు, ప్రభుత్వ నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలి, గుడికి బడికి దూరంగా ఉండాలి, జనావాసాలకు దూరంగా ఉండాలి అనేటటువంటి నిబంధనలు ఉన్నా కూడా భద్రాచలం పట్టణంలో మాత్రం అవేమి పాటించటం లేదు అనేది ఓపెన్ సీక్రెట్. దీనితోపాటు ఈ వైన్ షాపుల మీద వచ్చిన ఆదాయం సరిపోనట్లు ,ఈ షాపుల మీద పెట్టుబడులు పెట్టిన కొంతమంది గిరిజనేతరులు సిండికేట్ గా మారి 600 పై చిలుకు బెల్టు షాపులు సృష్టించి,ప్రభుత్వం కేటాయించిన వైన్ షాపుల్లోని ప్రధాన బ్రాండ్ల కొరత సృష్టించి అవే బ్రాండ్లను బెల్ట్ షాపులకు విక్రయించి, అధిక మొత్తంలో వసూలు చేస్తూ, అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కూడా ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులకు మరియు సిండికేట్ వ్యాపారస్తులకు ఉన్న అక్రమ సంబంధం ఏమిటో తెలియక నివ్వెరపోతున్న భద్రాచలం ప్రాంత వాసులు. బెల్టు షాపులు నడపకూడదని నిబంధనలు ఉన్నా కూడా సిండికేట్ వ్యాపారస్తుల దగ్గర ముడుపులు తీసుకొని, అక్రమ మద్యం వ్యాపారం చేయడానికి సంబంధిత అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు చర్చించుకుంటున్న ప్రజలు. వరుసగా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చి ఫిర్యాదులు వెళ్లిన సమయంలోనే కంటి చూపు చర్యల్లో భాగంగా తాత్కాలికంగా ఒక్కరోజు బెల్ట్ షాపుల మీద దాడులు చేయడం మళ్లీ మరుసటి రోజు నుంచి తీసుకుని వ్యాపారాలు కొనసాగించండి అని వారే సలహాలు ఇవ్వడం భద్రాచలం పట్టణంలో నిత్య కృతి గా మారింది. పట్టణంలోని అనేకమంది మహిళలు,పుర ప్రముఖులు, వివిధ రాజకీయ నాయకులు ఎప్పుడైనా ఒత్తిడి తీసుకు వస్తే సంబంధిత అధికారులే మధ్యవర్తులుగా మారి సెటిల్మెంట్లు చేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయని ప్రచారం జరుగుతూనే ఉంది. దానికి తగ్గట్టుగానే వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం. శ్రీరామనవమి సమీపిస్తున్న వేళ అనేక బెల్ట్ షాపుల ద్వారా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోమని షాపుల యొక్క ఫోటోలు తీసి మరి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే పరిస్థితి లేకపోవడం వలన, అసలు సంబంధిత అధికా రులు ఏ శాఖలో పని చేస్తున్నారు అని అనుమానాలు ప్రజల్లో నెలకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అక్రమ మద్యం దందా మూసి వేయడం కోసం జిల్లా కలెక్టర్ , ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ఉన్నతాధి కారులు మరియు ఆ శాఖ మంత్రి వర్యులు కలిగించుకొని ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం ఉన్న భద్రాచలంలో ఈ అక్రమ మద్యం దందా కి అడ్డుకట్ట వేయాలని కోరుతున్న భద్రాచల ప్రాంతవాసులు మరియు రామభక్తులు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:*

ధాన్యం సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం కలెక్టర్ అన్నపురెడ్డిపల్లి మండల పరిధి గుంపెన, నామవరంలలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కోతలు చాలా చోట్ల పూర్తయ్యాయని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 128 కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసి ప్రారంభించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు, తేమ పరీక్ష పరికరం, తూర్పారబట్టిన యంత్రం, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతులు ఎఫ్ఏక్యూ ప్రకారం తేమ శాతం, తాల్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసి పరిశీలించి, తేమ శాతం ఎంత ఉందని తనిఖీ చేశారు.ఏ మిల్లుకు ట్యాగ్ చేసింది ఆ మిల్లుకు పంపాలని, ఏ రోజు సేకరించిన ధాన్యం అదే రోజు రవాణ అయ్యేలా చూడాలన్నారు. కౌలు రైతుల జాబితా తయారు చేసి ముందస్తుగా టోకెన్లు ఇవ్వాలని, ధాన్యం డబ్బుల చెల్లింపులో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త తీసుకోవలన్నారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ దిగుబడి ఎలా ఉంది, కేంద్రాల్లో ధాన్యం అమ్ముతున్నారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుకు నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకొచ్చేలా రైతులను ప్రోత్సాహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నామవరం గ్రామంలో నీటి సరఫరా స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది? నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవా లని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామాల లోని నీటి నిలువలను వృధా చేయకుండా సక్రమ ంగా ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అయినప్పటికీ ప్రజలు త్రాగు నీటని వృధా చేయరాదని నిత్యవసర అవసరాలకు ముడి నీరును ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామాలలో ఉన్నటువంటి బోర్ వెల్స్ పనితీరును గ్రామాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రస్తుతం ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటూ, గ్రామాల్లో మరమ్మత్తులలో ఉన్న చేతి పంపులు, బోర్లు , మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను ఉపయోగిం చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు వేణుగోపాల్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఎం సివిల్ సప్లై అధికారి త్రీనాథ్ బాబు, తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, అశ్వారావుపేట ఇంచార్జి ఏ డి ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ఫైనాన్స్ దందా...

*అశ్వారావుపేట, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:*

స్థానికంగా కొందరు అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ ఉంటే... ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేయటానికి అశ్వారావు పేట, దమ్మపేట మండ లాలు అడ్డాగా మార్చుకుంటు న్నారు మరికొందరు.... ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలు కావడంతో అక్రమ ఫైనాన్స్ వ్యాపారులు తమ గిరి గిరి దందా మాఫియాతో రెచ్చి పోతున్నారు... పైకి అప్పులిస్తాం రమ్మంటారు ఆస్తులు ఏవో ఒకటి తాకట్టు పెట్టుకుంటారు. తిరిగి ఇవ్వడం కాస్త ఆలస్యమైనా నరరూప రాక్షసుల్లా మారిపోతారు డబ్బులు తిరిగి ఇచ్చేదాకా వెంటపడి వేధిస్తూ బాధితులకు నరకం చూపుతారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎలాంటి అనుమ తులు లేకుండా ఫైనాన్స్ దందాను కొనసాగిస్తూ గిరి గిరి దందాలతో పాటు ఫైనాన్స్ వ్యాపారం నిరాటం కంగా కొనసాగిస్తున్నారు. పేదలు ఆటో డ్రైవర్ లు, చిరు వ్యాపారులే లక్ష్యంగా ఈ దందా కొనసాగుతుందటంలో సందేహం లేదు. తనఖా పెట్టుకునేందుకు పట్టాదారు పాస్ పుస్తకం, బంగారం, వాహనాల పత్రాలతో పాటు బ్యాంకు చెక్కులను సైతం తీసుకుంటున్నారు.

**అనుమతులు లేకుండానే.... విచ్చలవిడిగా వ్యాపారం**

వడ్డీ వ్యాపారం చేయాలంటే మనీ లాండరింగ్ అనుమతి తప్పనిసరి అదేమీ లేకుండానే.. మమ్మల్ని అడిగేది ఎవరు? ఆపేదెవరు అన్నట్లు మండల కేంద్రాలు, చుట్టుప్రక్కల ఏజెన్సీ గ్రామాల్లో వడ్డీ వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోంది. చిన్న బడ్డీ కొట్టు మొదలుకొని ఆటో, లారీ డ్రైవర్ల వరకు రోజు వారి ఫైనాన్స్ దందా ఆధారపడి ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి, అనపర్తి తదితర పట్టణాల నుండి అశ్వారావు పేట మండలంలో అనేకమంది ఫైనాన్స్ వ్యాపారులు ఈ దందా నిర్వహిస్తున్నాట్లు సమా చారం. ఈ వ్యాపారులు వంద రూపాయలకు సుమారు 7 నుంచి 10 రూపాయల వరకు వడ్డీ రూపంలో వసూలు చేస్తు సకాలంలో చెల్లించు కుంటే వడ్డీకి వడ్డీ అదనంగా కట్టాల్సిందే అన్నట్లు వారి దందాను కొనసాగిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతా ల్లో ఈ అక్రమంగా జోరుగా సాగు తోంది. స్థానికంగా అక్రమంగా వడ్డీలు ఇచ్చే వ్యాపారులతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి మండ లంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ డైలీ ఫైనాన్స్ దందా చేస్తున్న వారిపై దృష్టి సారించి వడ్డీ వ్యాపారం అరికట్టేలా పోలీసులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# నిబంధనలకు పాతర అక్రమాల జాతర

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, 11 ఏప్రిల్, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇసుక అవసరాల కోసం ఏజెన్సీలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో సొసైటీ ఇసుక ర్యాంపులకు అనుమతులు ఇచ్చింది. ఇదంతా నాణానికి ఒకవైపు అయితే.. మరోవైపు మాత్రం బినామీ గుత్తేదారులకు గోదావరి నది అక్షయపాత్రలా మారింది. లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు సంపాదించు కోవాలనే లక్ష్యంతో బినామీ వ్యాపారులు భద్రాద్రి జిల్లా వైపు కన్నేశారు. అవినీతి అధికారులను ప్రసన్నం చేసుకొని తమ పాపపు సొమ్మును వారి హుండీలో నింపుతూ దర్జాగా ప్రభుత్వ ఖజానాను గద్దల తన్నుకు పోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా నిబంధనలు పాతర వేసి అక్రమాల జాతరకు తెర లేపారు. **వివరాల్లోకి వెళితే..** చర్ల మండల పరిధిలోని పెద్దిపల్లి ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తోడేస్తున్నారు. పెద్దిపల్లి గ్రామం వద్ద గోదావరిలో ట్రైబల్ సొసైటీ ఆధ్వర్యంలో 24.96 ఎకరాల్లో 179702 క్యూబిక్ మీటర్ల ఇసుకను నిబంధనల ప్రకారం తీయాల్సి ఉండగా ట్రైబల్ సొసైటీ సభ్యుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మైదాన ప్రాంతం నుండి వచ్చిన ఒక బినామీ కాంట్రాక్టర్ పలు అక్రమాలకు పాల్పడుతున్నారు. సొసైటీ సభ్యులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంపును తన అధీనంలోకి తెచ్చుకొని గిరిజనులకు ఉపాధి కల్పించకుండా అసలు వారి ప్రమేయం ఏమీ లేకుండా బినామీల హస్తగతం చేసుకున్నారు. గోదావరి మధ్యలో భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతూ టిప్పర్లతో డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. డంపు చేసిన ఇసుకను డీడీలు కట్టిన లారీలకు ఎత్తాలంటే అదనంగా మూడు వేల రూపాయలు ఇవ్వాల్సిందంటూ హుకుం జారీ చేశారు. ఈ వ్యవహారం వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తవ్వకాలకు గోదావరిలో తాత్కాలిక రహదారిని నిర్మించడానికి కూడా ఈ బినామీ కాంట్రాక్టర్ అక్రమ మార్గంలోనే కలివేరు గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గ్రావెల్ ను తవ్వినట్లుగా సమాచారం. ఈ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నప్పుడే భద్రాచలానికి చెందిన కొందరు విలేకరులు వార్తల కవరేజ్ కోసం ఆ ప్రాంతానికి వెళ్లగా వారిని బినామీ కాంట్రాక్టర్ కు చెందిన వ్యక్తులు అటకాయించడంతో ఆ వ్యవహారం రసాభాసగా మారి భద్రాచలం విలేకరులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా గోదావరి మధ్యలో భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతున్నా కనీసం చర్ల మండలానికి చెందిన రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోకపోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రా కాంట్రాక్టర్లు కొత్తగూడెం కు చెందిన మరొక బినామీ కాంట్రాక్టర్ తో కలిసి అధికారుల అండదండలతో పెద్దపల్లి ఇసుక ర్యాంపులో అక్రమాలకు పాల్పడుతున్నారని సమాచారం. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన టిఎస్ఎండిసి, మైనింగ్ శాఖల అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెద్దిపల్లి ఇసుక క్వారీలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి అక్రమార్కులపై చర్యలు తీసుకొని గిరిజనులకు ఉపాధి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి*

బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు మహంకాళీ రామారావు మాట్లాడుతూ. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహానీయుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే. అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోదరణకు కృషి చేశాడు. 1873 సెప్టెంబర్24 న తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే మహిళా విద్యకు మార్గదర్శకులు. మహిళలకు చదువు నేర్పించాలని ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి, మహిళల కోసం1848లో పూణేలో ప్రత్యేక పాఠశాల పెట్టించి చదువు నేర్పించారు. వితంతువుల కోసం కూడా స్థాపించిన ఘనత మన పూలేది ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవి ఆ మహానీయుడిని మనమందరం ఆయన ఆశలను నెరవేర్చుదాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం అధ్యక్షులు నిదానపల్లి బాలకృష్ణ, బూర్గంపాడు మండల అధ్యక్షులు దాసరి సాంబ, విద్యార్థి సంఘ అధ్యక్షులు జమ్మి సాయిరాం, బీసీ నాయకులు చిప్ప రాజు,కిర్తి కుమార్ పాల్గొన్నారు.

# నూకల రంగారావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శీతలపానీయాలు పంపిణీ

**- నూకల రంగారావును అభినందించిన ఎమ్మెల్యే**

**పాల్వంచ, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**





పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభినందించారు. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు పాల్వంచ పట్టణ పరిధి ఇందిరా కాలనీలోని ఈద్గాలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు నమాజ్ చేశారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులకు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో శీతలపానియాలు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూకల రంగారావు ఆరోగ్య పరిస్థితి బాగా లేనప్పటికీ ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో తన సన్నిహితులతో ఈద్గా వద్ద శీతలపానియాలు పంపిణీ చేయించడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. మతసామరస్యం పెంపొందిస్తున్న రంగారావు సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖాజా మియా, చాంద్, షఫీ, పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమ్మరాజు విజయ్, బట్టు మురళి,రాము నాయక్, బాలు నాయక్, సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓలపల్లి రాంబాబు, లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో పోరిక బలరాం నాయక్ విజయం తథ్యం

**- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి**





**భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ గురువారం భద్రాచలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని... తెలంగాణ రాష్ట్రంలో దృతరాష్ట్ర పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీ ప్రజల మనలను పొందిందని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేసి, సంక్షేమ పాలనను ప్రజలకు అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని,దానిలో భాగంగానే పార్లమెంట్ ఎలక్షన్ మేనిఫెస్టోలో భద్రాచల రామాలయానికి మరియు పట్టణ అభివృద్ధికి ఆటంకం అయినటువంటి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ద్వారా ఆంధ్రాలో విలీనమైన ఎటపాక,కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో విలీనం చేసి, భద్రాచల రామాలయాన్ని, భద్రాచల పట్టణాన్ని అభివృద్ధి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి అంటే అది ఒక కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని తెలంగాణ ప్రజలు నమ్ముతున్నారని, అందుకే మహబూబాబాద్ పార్లమెంట్ బరిలో ఉన్న బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని, దేశంలో కూడా ఇండియా కూటమి అధికారం చేపట్టి,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని ఆయన ఘంటాపథంగా చెప్పారు. ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించాలి : టీఎస్ యుటిఎఫ్

**భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి**



ఆధునిక వైతాళికుడు, స్త్రీజనోద్ధరణ,సామాజిక న్యాయం, విద్య ఆవశ్యకతను నొక్కి వక్కాణించిన తత్వవేత్త జ్యోతిరావు పూలే 198 వ జయంతి కార్యక్రమం స్థానిక బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ వీ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్ మాట్లాడుతూ యుగయుగాలుగా సమాజంలో ఉన్న చీకటిని పారదోలడానికి విద్య ఒక్కటే సరైన మార్గమని,విద్యార్థులు ఆత్మగౌరవం కోసం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, మహనీయుల త్యాగాలు స్మరించుకోవాలని, విద్యార్థులు విద్యావకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని, నారాయణ, చైతన్య విద్యార్థులతో పోటీపడాలని, సాంకేతిక విద్యను అభ్యసించాలని,జాతీయ నాయకుల జీవితాలను చదవాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, దుమ్ముగూడెం అధ్యక్షులు కేఎం కరుణ కుమార్, ప్రధాన కార్యదర్శి సంగం శ్రీనివాస్, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, భద్రాచలం అధ్యక్షులు జే శ్రీను, మహిళా కార్యదర్శి ఎం వి ఎల్ ప్రసన్న,సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, ఎస్ ఎన్ ఎం కాంప్లెక్స్ కన్వీనర్ సత్యనారాయణ,మండల కార్యదర్శి రమణమూర్తి,ఉపాధ్యాయులు బాలాజీ రాజు, మైనార్టీ గురుకుల ఉపాధ్యాయులు జీవన్ కుమార్, మురళి. బీసీ వెల్ఫేర్ పాఠశాల ఉపాధ్యాయులు అనిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

**అశ్వారావుపేట, మార్చి 21, ప్రజాజ్యోతి:**

మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లక సేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు ముల్లపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, రమాదేవి, స్వప్న, పృథ్వీ,గౌరీ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.జె.కె.అహ్మద్‌కు ఘన సన్మానం



**పాల్వంచ, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉగాది ఉత్సవాలు గురువారం ముగిశాయి. ఉత్సవాల్లో చివరి రోజు నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాల్వంచ కళాపరిషత్ నిర్వాహకులు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు జరిగిన ఉగాది ఉత్సవాల్లో అహ్మద్ తమకు అందించిన తోడ్పాటుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కళాపరిషత్ నిర్వాకులు రాజు గౌడ్, డాక్టర్ నామ బుచ్చయ్య, వేముల కొండలరావు, టి.లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలోనూ ఉపాధి పనులు

**టేకులపల్లి, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**



మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకము లో రోజువారి వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచడంతో మండుటెండలను లెక్కచేయకుండా కూలీలు పనులకు పోటెత్తుతున్నారు. టేకులపల్లి మండలంలో గ్రామపంచాయతీలలో పెద్ద ఎత్తున ఉపాధి పనులు జరుగుతున్నాయి ఉపాధి కూలీలు అధిక సంఖ్య లో పాల్గొంటున్నారు. పని చేసే చోట, కూలీలకు అవసరమైన వసతులు కల్పిం చకపోవడం వలన కూలీలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మండుటెం డల్లో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడం విచారకరం. పని ప్రదేశాల్లో నీడ లేకపోవడంతో వారు రోజంతా ఎండలోనే ఉండాల్సిన వస్తుంది టెంట్లు, గుడారాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చిన అవి ఎక్కడ అమలు అవడం లేదు. పట్టాలు, గడ్డపారలు కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం సమకూర్చక పోవడంతో కూలీలు వాటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పని సందర్భంగా గాయపడిన అస్తవ్యస్త తకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందుబాటులో లేదు. గతంలో కిట్లు సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన కొన్ని గ్రామాల్లో అమలు కావడం లేదు. మరో వైపు కూలీలకు మంచినీటి కొరత తీవ్రంగా ఉంది. పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా సీతక్కు ప్రమాణం చేసిన తర్వాత ఉపాధి హామీ కూలీలకు మంచినీటి వసతిని స్థానిక గ్రామపంచాయతీలు సమకూర్చేందుకు ఉద్దేశించిన దస్త్రంపై తొలి సంతకం చేశారు. కానీ దీన్ని అమలు చేయడంపై అధికారులు దృష్టి సారించడం లేదు. దీంతో కూలీలు నిత్యం వడ దెబ్బకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఉపాధి కూలీలకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని కూలీలు కోరుతున్నారు.

# కోటి గోటి తలంబ్రాలు సమర్పించిన బెంగళూరుకు చెందిన భక్తులు



**భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి బెంగళూరుకు చెందిన భక్తులు కోటి గోటి తలంబ్రాలు సమర్పించారు. కోరుకొండ కు చెందిన శ్రీ కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో వీరు గత నాలుగు సంవత్సరాల నుంచి సీతారాముల కళ్యాణానికి గోటి కోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారు.శ్రీ కృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు సీతారాముల కోసం ప్రత్యేకంగా వరి పంట వేసి పండిన వడ్లను వివిధ ప్రాంతాలకు పంపించి భక్తుల చేత వడ్లను గోటితో వలపించి సీతారాముల కల్యాణానికి అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో బెంగుళూరుకు చెందిన భక్తులకు కళ్యాణ అప్పారావు వడ్లను పంపించగా వారు భక్తిశ్రద్ధలతో కోటి గోటి తలంబ్రాలు తయారుచేసి గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధికి చేరుకుని కోటి గోటి తలంబ్రాలు సమర్పించారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ వేడుకలు



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 11, ప్రకాజ్యోతి:** నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి 30వ రోజు నెలపొడుపు చూసిన మరుసటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను పీ వి కాలనీలో ముస్లిం సోదరులు కూనవరం వాటర్ ట్యాంక్ వద్ద ఈద్గాలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, మసీదు మత ప్రబోధకులు హఫీజ్ సాబ్ ఇస్మాయిల్ ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత మరియు దేశభక్తి పరమత సహనం,ఐక్యత, సామాజిక సేవ లాంటి చక్కని అంశాలను ముస్లిం సోదరులకు అర్థమయ్యేలా వివరించారు, నిరుపేద ఆకలి గుర్తించి వారికి సహాయపడే విధంగా చెల్లించే ఫిత్రా (దానం) ప్రత్యేకతను ముస్లిం సోదరుల బాధ్యతలను ఆయన తమ ప్రవచనంలో గుర్తు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ముస్లింలు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు, బొంబాయి కాలనీ ఖబరస్థాన్ సందర్శించి అమరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, రంజాన్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా మసీదు కమిటీ చక్కని ఏర్పాట్లు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని పివి కాలనీలో ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి అత్తరు, సెంటు వాసనలతో, ప్రత్యేక వంటకం ఖీర్ సేమ్యా , బిర్యాని రుచులను బంధు మిత్రులతో ఆస్వాదిస్తూ పండుగ జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో సదర్ ఎండి హబీబ్ , షేక్ అబ్దుల్ రవూఫ్, ఇస్మాయిల్ , సలీం, నూర్ అహ్మద్, పర్వేజ్ , హుస్సేన్ ఖాన్ ఫెరోజ్, అఫ్జల్, రహీం, మోహినుద్దీన్, అమీనుద్దీన్, ఇమ్రాన్, గయాసుద్దీన్, కలీం ,ఖాజా, మోయిన్ కమిటీ సభ్యులు మత పెద్దలు, ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు





**అశ్వారావుపేట, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** ఉపవాసాలు ప్రార్థనలు దాన ధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్ఠలతో గడిపిన ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈద్గాల ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఆచరించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి మతగురువులు వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం వచ్చే రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మసీదులు ప్రత్యేక ప్రార్థనలతో మార్మోగాయి. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు ఉపదేశించారు. ప్రత్యేక వస్త్రధారణ, సంప్రదాయ దుస్తులతో ముస్లింలు సందడి చేశారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వయస్సు, కుల, మత తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే తెల్లం



**చర్ల, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి** ఆర్ కొత్తగూడెం గ్రామంలో జరిగిన మెగా వాలీబాల్ టోర్నీ మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం మండలాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన మొదటి విజేతలు కొత్త మారేడుబాక టీం కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా 20,000 రూపాయలు మొదటి బహుమతి అందజేశారు. రెండవ విజేతగా చర్ల మండలం కొయ్యూరు గ్రామస్తులు ఇందుల రామారావు సత్యవతి జ్ఞాపకార్థం రెండవ బహుమతి 12వేల రూపాయలు వారి కుమారులు రమేష్, బుచ్చిబాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మూడో బహుమతిగా అంజి పాక గ్రామస్తులు 6000 సూరిబాబు మామిడిగూడెం గారిచే ఇవ్వడం జరిగింది. ఈ మెగా వాలీబాల్ టోర్నీలో సహకరించిన గ్రామస్తులు గ్రామ ప్రజలు ,యువజన నాయకులు, గ్రామ పెద్దలు తుర్రం రవి కుమార్, మహమ్మద్ ఇర్షాద్, కొల్లూరి ప్రవీణ్, మురారి ,బిందు, ప్రతాప్, వరుస పవన్, మొగలి రాజేష్ ,లంక సాగర్, ఆకుల భాను కుమార్ ,బెల్లం అనిల్ కుమార్, ఇమ్రాన్ భాయ్ అదేవిధంగా సహకరించిన గ్రామ పెద్దలు జోగిరాజు, చిట్టిబాబు రాజు, సీతారామరాజు, రాజాబాబు గారు, కెల్లా రామ,చింతకాయల హరిబాబు, కారం నరేష్, సాగర్, యుగంధర్, ఇందుల రమేష్ ,ఇందల బుచ్చిబాబు తరఫున హృదయపూర్వక అభినందన ధన్యవాదాలు తెలియజేసారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**అశ్వారావుపేట, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** భారతీయ సామాజిక కార్యకర్త, కుల రహిత సమాజానికి కృషి చేసిన సంఘ సంస్కర్తగా, తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్లో బీసీ సంఘాలు, పలు పార్టీల నాయకులు, ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావుపూలే 197 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రింగ్ రోడ్డు సెంటర్లోని మహా మహాత్మ జ్యోతిరావు పూలే, విగ్రహానికి బీసీ సంఘాల నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నివాళులర్పించిగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ చదువు అందరికీ ఎంతో అవసరమని స్వతహాగా పాఠశాలను ప్రారంభించిన ఆదర్శ ప్రాయుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడుగా సమాజ అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో విద్య ఎంతో అవసం మని మహిళల విద్య పట్ల ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తిగా పేరుగాంచారని కొనియాడారు. స్వార్థం కోసం కాకుండా లాభాపేక్ష లేకుండా భారత దేశంలో సేవ చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. అటువంటి ఆయన మనందరికీ ఆదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** ముస్లింలకు పవిత్ర పండుగ అయిన రంజాన్ వేడుకలను భద్రాచలంలో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉపవాస దినా ల అనంతరం బుధవారం నాడు నెల వంక కనిపించగా గురువారం ముస్లిం కుటుం బాలు రంజాన్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని ఏఎం సీ కాలనీ లో ఉన్నటువంటి ఈద్గాలో వేలాది మంది ముస్లింలు రంజాన్ ప్రార్థన నిర్వహించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలపగా, స్నేహితులకు ఆత్మీయులకు సేమియాలు పంచి వేడుకలు నిర్వహించారు. ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న షేక్ షఫీ, అబ్దుల్లా, మునాఫ్ ,అజీమ్ లు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే రంజాన్ పండుగను భారతదేశంలోనే కాక ప్రపంచంలోని అన్ని దేశాల్లో ముస్లింలు సుఖ సంతోషాలతో నిర్వహించుకుంటున్నారని అన్నారు. రంజాన్ ఉపవాస నెల సందర్భంగా ఇఫ్తార్ విందు ఇచ్చిన రాజకీయ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రంజాన్ తోఫా పేరుతో పేద ముస్లింలకు అండగా నిలిచిన ప్రముఖులకు,వివిధ పార్టీల నాయకులకు ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలలో సలీం, అక్బర్, అలీ, పాషా, మస్తా తదితర ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయండి



**భద్రాచలం/దుమ్ముగూడెం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి:** నేడు దుమ్ముగూడెం మండలం లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలనిమండల అధ్యక్షులు సత్య నారాయణ మూర్తి కోరారు. లక్ష్మీ నగరం బి ఆర్ ఎస్ పార్టీ కార్యలయంలో జరిగిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా నేడు అనగా 12-4-2024 న శుక్రవారం దుమ్ముగూడెం, భద్రాచలం చర్ల మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం గంగోలు కాళికా దేవి గుడి దగ్గర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేసు లక్ష్మీ,పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, పార్టీ అధికారప్రతినిధి జానిపాషా,పార్టీ ప్రచారకమిటి అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు,యూత్ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకట్,పార్టీ గిరిజన సంఘం నాయకులు పోడియం సుబ్బారావు,పార్టీ నాయకులు కొండపల్లి నరేంద్ర,ఆకుల అనిల్,నోముల రామిరెడ్డి,పిలక నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఈద్' వేడుకలు





**-ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక రంజాన్**

**ములకలపల్లి, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** ప్రేమ, స్నేహం, సామరస్యం, సోదర భావాలకు ప్రతీక రమజాన్ పర్వదినమని ప్రముఖ పాత్రికేయులు యండి. ఉస్మాన్ ఖాన్ అన్నారు. మండల వ్యాప్తంగా ముస్లిం సహోదరులు గురువారం రమజన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ములకలపల్లి, జగన్నాథపురం ఈద్గా లలో ప్రత్యేక నమాజులు ఆచరించి, ఘనంగా నిర్వహించారు. జగన్నాథపురంలో జరిగిన 'ఈద్ ' వేడుకల్లో ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ... సమాజంలో మానవుల మధ్య ప్రేమ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందాలన్నారు. మానవులు పరస్పరం ఒకరినొకరు ప్రేమించుకోవాలని, ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, మనసులోని కల్మషాన్ని కడిగేసి, గుండెలనిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. ఎవరికి కష్టమొచ్చినా స్పందించాలనీ, సంతోషంలో అందరినీ భాగస్వాముల్ని చేయాలన్నారు. రమజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం లాంటి సుగుణాలను మిగతా పదకొండు నెలల్లో కూడా ఆచరించాలన్నారు. దేవుడు మానవాళిపై కురిపించిన అనుగ్రహాలన్నిటిలో పవిత్రఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు. మానవుడి భౌతిక అవసరాలకోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసినదైవం, వారి పారలౌకిక సాఫల్యానికి ఖురాన్ ద్వారా మార్గదర్శనం చేశాడని, రమజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్షణ ఇచ్చాడని చెప్పారు. రమజాన్ లో అలవరచుకున్న క్రమశిక్షణను మిగతా జీవితంలో ఆచరించాలని తన సందేశంలో సూచించారు. ఉపవాసాలవల్ల పేదవారి ఆకలిబాధలు తెలుస్తాయన్నారు. సమాజంలోని పేదసాదల పట్ల బాధ్యతతో మసలుకోవాలన్నారు. పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గాలు గణనీయంగా తగ్గిపోతాయన్నారు. ప్రేమ, పరోపకారం, సామరస్యానికి ప్రతీక అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సమాజంలోని దుర్మార్గాలు, ఉన్మాదాలకు వ్యతిరేకంగా గళం విప్పాలన్నారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులపట్ల అవగాహన పెంచుకోవాలని, మతోన్మాద, ఫాసిస్టు శక్తుల దూకుడుకు అడ్డుకట్ట వేయాలన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని, మానవతా విలువల్ని గౌరవించే వ్యక్తులు, సంస్థలు, పార్టీలను బలోపేతం చేయాలని, కులాల మధ్య మతాలమధ్య చిచ్చుపెట్టి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకునే మతోన్మాద భావజాలం కలిగిన వ్యక్తులను, సంస్థలను, పార్టీలను నిలువరించాలని పిలుపునిచ్చారు. ములకలపల్లి ఈద్గాలో జరిగిన వేడుకలలో కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, గాదె తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బిక్కుమళ్ళ సుధాకర్ లు ములకలపల్లి ఈద్గా లో జరిగిన వేడుకలలో పాల్గొని, ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మండల కోఆప్షన్ మెంబర్ జబ్బార్ , జాఫర్, తాహెర్ బాబా, సుభానీ, బషీర్, రహీం, అబ్దుల్లా, అజీజ్ , హసన్, జాని, యాఖూబ్, వాజిద్, జునైద్, జానీ, జమాల్, షబ్బీర్ , బాజీబాబా, సమీవుల్లా, ఉబైద్, తదితరులు పాల్గొన్నారు.

# అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే

**- కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతిని గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవం నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలను చదువుకు దూరంగా పెట్టిన పరిస్థితిలో జ్యోతిరావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. దళిత, బహుజన, స్త్రీల చదువుకోసం 1848లోనే తన సహచరి సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారత దేశంలో తొలి పాఠశాలను స్థాపించాడని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడని, బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేసి వారికి మెరుగైన జీవితం అందించారని కొనియాడారు. స్వేచ్ఛా, సమానత్వం, సంక్షేమం, అందరూ ఆనందంగా బ్రతకాలన్న లక్ష్యాన్ని తన జీవితంలో భాగం చేసుకొని జీవితాన్ని సార్థకత చేసుకున్న పూలే నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశించిన లక్షలను నెరవేర్చేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, జి వీరస్వామి, నాయకులు రమణమూర్తి, జె గట్టయ్య, సందెబోయిన శ్రీనివాస్, మధుకృష్ణ, యు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ముస్లిం పర్వదినం రంజాన్

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**





**పాల్వంచ, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** కులమతాలకతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ముస్లింల పర్వదినం రంజాన్ అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు వుండి పవిత్రంగా జరుపుకునే ఈద్ రంజాన్ సందర్భంగా గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి ఇందిరా కాలనీ, పాత పాల్వంచలోని ఈద్గాల వద్ద కొత్వాల ముస్లిం సోదరులను కలుసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. కొత్వాల మాట్లా డుతూ.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లు అంతా భాయి భాయి అంటూ సోదరభావంతో మెలిగే పవిత్ర పర్వదినం రంజాన్ అన్నారు. అన్ని మతాల వారు తమ తమ దేవుళ్లను కొలిచేది ఒక్కటేనని అదే మానవత్వం అని కొత్వాల అన్నారు. కొత్వాలను సత్కరించిన ముస్లిం సోదరులు ఈ సందర్భంగా పాల్వంచ, పాత పాల్వంచలోని ముస్లిం సోదరులు కొత్వాలను తమ గృహాలకు ఆహ్వానించి, సేమియా తాగించి, శాలువాతో సత్కరించారు. కొత్వాల వారికి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, చాంద్ పాషా, భట్టు మురళి, బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధర్మసోత్ ఉపేంద్ర, గండు భరత్, కాపా శ్రీను, నాగిరెడ్డి, పసల గోపి, వానపాకుల రాంబాబు, యమ్మున, మల్లిఖార్జున్, భట్టు ప్రవీణ్, సూర్యకిరణ్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ఆన్‌లైన్‌లో గదులు బుకింగ్ సౌకర్యం : కలెక్టర్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో ఏప్రిల్ 17, 18 తేదీలలో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేక మహోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం ఆన్లైన్లో గదులు బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడినది అని ఒక ప్రకటన విడుదల చేశారు. https://book.bhadrachalamonline.com/book-hotel ఈ లింకు ద్వారా శ్రీరామ నవమి, మహా పట్టాభిషే కానికి విచ్చేయు భక్తులు గదులు బుకింగ్ చేసుకోవలసిందిగా తెలిపారు.

# సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** సమ సమాజ స్థాపనకై అహర్నిశలూ కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతి బాపు పూలే అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి బాపు పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి పూలే అని, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన అన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, చాంద్ పాషా, భట్టు మురళి, బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధర్మసోత్ ఉపేంద్ర, గండు భరత్, కాపా శ్రీను, నాగిరెడ్డి, పసల గోపి, వానపాకుల రాంబాబు, యమ్మున, మల్లిఖార్జున్, భట్టు ప్రవీణ్, సూర్యకిరణ్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**టేకులపల్లి, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. టేకులపల్లి బేతంపూడి ఈద్గాలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక దర్గా కమిటీ సభ్యులు, టేకులపల్లి మసీదు కమిటీ సభ్యులు, మతపెద్దలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# విశ్వమానవ సోదరభావాన్ని చాటేదే రంజాన్: ఎమ్మెల్యే కూనంనేని





**పాల్వంచ, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

విశ్వమానవ సోదరభావాన్ని చాటేదే రంజాన్ ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ పండుగ సంధర్భం గా గురువారం స్థానిక ఇందిరా కాలనీ వద్ద ఉన్న ఈద్గాల్లో ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని వారికి రంజాన్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ మేరకు కూనంనేని మాట్లాడుతూ.. దాతృత్వం, క్రమ శిక్షణ, ధార్మికచింతనల కలయిక 'పవిత్ర రంజాన్'ని సంపాదనలో కొంత భాగాన్ని పేదల ఆకలి తీర్చేం దుకు కేటాయించడం మహొన్నత మైనదినీ అన్నారు. మతసామ రస్యాన్ని చాటేందుకు పండుగలు దోహదపడతాయినీ, మతాలకతీ తంగా కలిసి మెలిసి ప్రజలంతా ఉంటూ దేశ మౌలిక సూత్రాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, ముస్లిం మైన రిటీ రాష్ట్ర నాయకులు నయీామ్ ఖురేషి, సీపీఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమాలీ సాయి బాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వ రరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, నాయకులు ఎండీ అస్లాం, అన్నారపు వెంకటేశ్వర్లు, అల్లికాం తయ్య, వై వెంకట్రామయ్య, ముత్యాల కిరణ్, కోడి నాగేశ్వరరావు, కొత్త సురేష్, ఎండ్ పాషా, ఎరుకల వెంక టేశ్వర్లు, రామకృష్ణ, సత్యనారాయణ, వేములపల్లి శేఖర్, ఉ హరీష్, ఇమ్రాన్, రిజ్వాన్, ఖాయుమ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

**– ముస్లిం సోదరుల ఆతిథ్యం స్వీకరించిన ఎమ్మెల్యే కూనంనేని**

ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న అనంతరం పట్టణ పరిధిలోని పలువురు ముస్లిములు వారి ఇంటికి కూనంనేని నీ ఆహ్వానించగా, కూనంనేని వారి ఆతిథ్యం స్వీకరించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపి, చిన్నపిల్లలతో ముచ్చటించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

## - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ వహించగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ... సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిరావు పూలే అని,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని,అంటరానితనాన్ని రూపుమాపడం కోసం కృషిచేసిన సంఘసంస్కర్త అని, మహిళా విద్య అభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత అని, సామాజిక అసమానతలు తొలగించిన కాంతిరేఖ దీన జనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.పూలే గారి సేవలు ఈ సమాజంలో చిరస్మరణీయం, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు అన్నారు.అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు.ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, ఈటె రాజేశ్వరరావు, భీమపాక పెదరాజు, అరికెళ్ల తిరుపతిరావు, జయశంకర్ రావు, చాట్ల రవికుమార్, మామిడి పుల్లారావు, మదర్ తెరిసా ట్రస్ట్



నిర్వాహకులు కొప్పుల మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఉపేందర్,ఇసంపల్లి ముత్యం, న్యాయవాది ఆవులూరు సత్యనారాయణ, న్యాయవాది పేరాల నాగరాజు, న్యాయవాద విద్యార్థిపర్నందిఅనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులుకొమ్మగిరి వెంకటేశ్వర్లుమాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, వల్లే పోగు రాంబాబు, బేడ బుడగ జంగం నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు ,దళిత ఉద్యమ నాయకులు గద్దల బాబురావు, గాడిద రాఘవులు, ధర్మ సమాజ్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మోదుగ ప్రకాష్, పట్టణ అధ్యక్షులు వేల్పుల వెంకన్న, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల నాగమణి, అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, మాదిగ దండోరా జిల్లా మహిళ అధ్యక్షురాలు వెంకట నరసమ్మ, కొక్కెరపాటి , బాసిపోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈద్–ఉల్–ఫితర్





**బూర్గంపహాడ్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

నెలరోజులుగా కఠోర ఉపవాసాలు చేసి నేడు ఈద్–ఉల్–ఫీతర్ (రంజాన్) నమాజ్ ను అత్యంత భక్తి శ్రద్ధలతో ముస్లిమ్ సోదరులు ఘనంగా పండగ జరుపుకున్నారు.బూర్గంపహాడ్ మండల పరిధిలోని అన్ని మసీదులలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రాచీన గొమ్మురు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కు తగిన ఏర్పాట్లను జామ మస్జీద్ కమిటీ ఏర్పాటు చేశారు.

**ఈద్గా ప్రార్థనకు హాజరైన బట్టా విజయ్ గాంధీ...**

భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతిరూపకంగా నడుచుకోవడమే అల్లాహ్ మార్గం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్ట విజయ గాంధీ అన్నారు .రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం జింకలగూడెం గ్రామంనందు మైనారిటీ సోదరులు ఏర్పాటుచేసుకున్న ఈద్గా ప్రార్ధనకు ఆయన హాజరయ్యారు . అలా ఆశీర్వాదం తీసుకున్నారుఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు,మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు..

# ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

రంజాన్ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల మైనార్టీ పరిశీలకులు మహమూద్ ఖాన్ ముస్లిం మత పెద్దలతో కలిసి బూర్గంపాహాడ్ మండలం సారపాక లో ఉన్న ఈద్గా లో ఈద్–ఉల్–ఫితర్ నమాజును పాటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమత సహనాన్ని, మతసామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్రమైన పండుగ రంజాన్ అని ఈద్గా లో సుమారు 2000 మంది ముస్లిం సోదరులు ఈద్–ఉల్–ఫితర్ నమాజును భక్తి శ్రద్ధలతో పాటించడం జరిగిందన్నారు. అనంతరం ఒకరిని ఒకరు కలుసుకుంటూ శుభాకాంక్షలు తెలియచేసుకోవడం జరిగిందన్నారు ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా సాదిక్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఎక్స్ ఎంపీపీ షేక్ సైదులు, మండలం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మీరా, ఎస్ ఎన్ కే టి ట్రాన్స్పోర్ట్ షేక్ సుభాని, ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్ట్ కాజా, మహబూబ్ ఖాన్, సయ్యద్ జలాల్, సయ్యద్ వలి, మహమ్మద్ ఖాసిం, సయ్యద్ కరీం, సయ్యద్ అహ్మద్, గౌస్, అబ్దుల్ రజాక్ భాష, అక్బర్ ముస్లిం పెద్దలు మత గురువులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**

మహనీయుల జయంతి మహొత్సవ కమిటీ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అసంఘటిత రంగ కార్మికులతో మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినారు .ఈ జయంతి వేడుకల్లో పలువురు కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొని పూలతో ఘనమైన నివాళి అర్పించారు. అనంతరం కమిటీ కన్వీనర్ కే వి రమణ మాట్లాడుతూ మహిళా విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని తలచి క్రీ. శ 1848లో మహారాష్ట్ర పూణేలో మొట్టమొదటి పాఠశాల నిర్మించి ఎన్నో అవమానాలను భరించి బాలికలు, వితంతువులు, మహిళలకు తన సతీమణి శ్రీమతి సావిత్రిబాయి పూలే మరియు మిత్రుల సహకారంతో విద్యా బోధన చేశారని తెలియజేశారు. ఆనాడు సత్యశోధక్ సమాజ్ సంస్థ ఏర్పాటు ద్వారా సతీసహగమనం, వితంతువుల సాంఘిక బహిష్కరణ , బాల్యవివాహాలు , అంటరానితనం లాంటి సాంఘిక దురాచారాలను రూపుమాపుటలో విశేష కృషి చేశారని వివరించారు . ఈ జయంతి వేడుకలో మహనీయుల జయంతి మహొత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుభూపల్లినరసింహారావు కన్వీనర్ కే వి రమణ, మంద నాగరాజు మాజీ ఎంపీటీసీ, జర్నలిస్టు కందుకూరి శ్రీనివాస చారి , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్, అయ్యోరి శ్రీహరి, బండ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక రాంబాబు, మందా సంపత్, కేసుపాక నరేష్ , రాయల బతుకయ్య, కేసుపాక పిచ్చయ్య, తోకల రాజయ్య, బండ్ల పుల్లయ్య, తోకల దుర్గాప్రసాద్, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.